# ద్వితీయోపదేశ కాండము 11వ అధ్యాయము

## యెహోవానుప్రేమించి ఆయనకట్టడలను గైకొనవలెను

1 కాబట్టి నీవు నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన విధించినవాటిని అనుసరించి ఆయన కట్టడలను విధులను ఆజ్ఞలను
ఎల్లప్పుడు గైకొనవలెను. 2 నీ దేవుడైన యెహోవా చేసిన శిక్షను ఆయన మహిమను ఆయన బాహుబలమును ఆయన చాపిన చేతిని
3 ఐగుప్తులో ఐగుప్తురాజైన ఫరోకును అతని సమస్త దేశమునకును ఆయన చేసిన సూచనక్రియలను కార్యములను 4 ఆయన ఐగుప్తు
దండునకును దాని గుఱ్ఱములకును రథములకును చేసిన దానిని, వారు మిమ్మును తరుముచుండగా ఆయన ఎఱ్ఱసముద్ర జలమును
వారిమీద ప్రవహింపజేసిన దానిని 5 యెహోవా నేటివరకు వారిని నశింపజేసినరీతిని, మీరు ఆ స్థలమునకు వచ్చువరకు ఎడారిలో
మీకొరకు చేసిన దానిని యెహోవా నేటివరకు వారిని నశింపజేసినరీతిని, మీరు ఈ స్థలమునకు వచ్చువరకు ఎడారిలో మీకొరకు
చేసినదానిని 6 రూబేనీయుడైన ఏలీయాబు కుమారులైన దాతాను అబీరాములకు చేసిన పనిని, భూమి నోరు తెరిచి వారిని వారి ఇండ్లను
గుడారములను వారి యొద్దనున్న సమస్త జీవరాసులను ఇశ్రాయేలీయులందరి మధ్యను మ్రింగివేసిన రీతిని, చూడకయు ఎరుగకయున్న
మీ కుమారులతో నేనుమాటలాడుట లేదని నేడు తెలిసికొనుడి. 7యెహోవా చేసిన ఆ గొప్ప కార్యమంతయు మీ కన్నులే చూచినవి గదా.

**Deuteronomy 11:** ***The great work God wrought for Israel.*** 11:1 Therefore thou shalt love the
LORD thy God, and keep his charge, and his statutes, and his judgments, and his commandments, alway. 11:2 And know ye this
day: for *I speak* not with your children which have not known, and which have not seen the chastisement of the LORD your God,
his greatness, his mighty hand, and his stretched out arm, 11:3 And his miracles, and his acts, which he did in the midst of Egypt
unto Pharaoh the king of Egypt, and unto all his land; 11:4 And what he did unto the army of Egypt, unto their horses, and to
their chariots; how he made the water of the Red sea to overflow them as they pursued after you, and *how* the LORD hath
destroyed them unto this day; 11:5 And what he did unto you in the wilderness, until ye came into this place; 11:6 And what he
did unto Dathan and Abiram, the sons of Eliab, the son of Reuben: how the earth opened her mouth, and swallowed them up, and
their households, and their tents, and all the substance that *was* in their possession, in the midst of all Israel: 11:7 But your eyes
have seen all the great acts of the LORD which he did.

## దీవెనలు శాపములు

8 మీరు బలము గలిగి స్వాధీనపరచుకొనుటకై నదిదాటి వెళ్లుచున్నా దేశమందు ప్రవేశించి దాని స్వాధీనపరచుకొనునట్లును
9 యెహోవా వారికిని వారి సంతానమునకును దయచేసెదనని మీ పితరులతో ప్రమాణము చేసిన దేశమున, అనగా పాలు తేనెలు
ప్రవహించు దేశమున మీరు దీర్ఘాయుష్మంతులగునట్లును నేను ఈ దినమున మీకాజ్ఞాపించు ఆజ్ఞలనన్నిటిని మీరు గైకొనవలెను.
10 మీరు స్వాధీనపరచుకొనబోవు దేశము మీరు బయలుదేరి వచ్చిన ఐగుప్తుదేశము వంటిది కాదు. అక్కడ నీవు విత్తనములు విత్తి
కూరతోటకు నీరు కట్టినట్లు నీ కాళ్లతో నీ చేలకు నీరు కట్టితివి. 11 మీరు నది దాటి స్వాధీనపరచుకొనుటకు వెళ్లుచున్న దేశము
కొండలు లోయలు గల దేశము. 12 అది ఆకాశవర్షజలము త్రాగును. అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన
యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును. 13 కాబట్టి మీ పూర్ణహృదయ
ముతోను మీ పూర్ణాత్మతోను దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయనను సేవింపవలెనని నేడు నేను మీకిచ్చు ఆజ్ఞలను మీరు జాగ్రత్తగా
వినినయెడల 14 మీ దేశమునకు వర్షము, అనగా తొలకరివానను కడవరివానను దాని దాని కాలమున కురిపించెదను. అందువలన
నీవు నీ ధాన్యమును నీ ద్రాక్షారసమును నీ నూనెను కూర్చుకొందువు. 15 మరియు నీవు తిని తృప్తిపొందునట్లు నీ పశువలకొరకు
నీ చేలయందు గడ్డి మొలిపించెదను. 16 మీ హృదయము మాయలలో చిక్కి త్రోవవిడిచి యితర దేవతలను పూజించి వాటికి
నమస్కరింపకుండ మీరు జాగ్రత్తపడుడి. 17 లేని యెడల యెహోవా మీ మీద కోపపడి ఆకాశమును మూసివేయును; అప్పుడు వాన
కురియదు, భూమిపండదు, యెహోవా మీకిచ్చుచున్న ఆ మంచిదేశమున ఉండకుండ మీరు శీఘ్రముగా నశించెదరు.

***Promises and threatenings.*** 11:8 Therefore shall ye keep all the commandments which I command you this day, that ye
may be strong, and go in and possess the land, whither ye go to possess it; 11:9 And that ye may prolong *your* days in the land,
which the LORD sware unto your fathers to give unto them and to their seed, a land that floweth with milk and honey. 11:10 For
the land, whither thou goest in to possess it, *is* not as the land of Egypt, from whence ye came out, where thou sowedst thy seed,
and wateredst *it* with thy foot, as a garden of herbs: 11:11 But the land, whither ye go to possess it, *is* a land of hills *and* valleys,
and drinketh water of the rain of heaven: 11:12 A land which the LORD thy God careth for: the eyes of the LORD thy God *are*
always upon it, from the beginning of the year even unto the end of the year. 11:13 And it shall come to pass, if ye shall hearken
diligently unto my commandments which I command you this day, to love the LORD your God, and to serve him with all your

heart and with all your soul, 11:14 That I will give *you* the rain of your land in his due season, the first rain and the latter rain, that thou mayest gather in thy corn, and thy wine, and thine oil. 11:15 And I will send grass in thy fields for thy cattle, that thou mayest eat and be full. 11:16 Take heed to yourselves, that your heart be not deceived, and ye turn aside, and serve other gods, and worship them; 11:17 And *then* the LORD'S wrath be kindled against you, and he shut up the heaven, that there be no rain, and that the land yield not her fruit; and *lest* ye perish quickly from off the good land which the LORD giveth you.

## ఈ నా మాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొనవలెను.

18 కాబట్టి మీరు ఈ నా మాటలను మీ హృదయములోను మీ మనస్సులోను ఉంచుకొని వాటిని మీ చేతులమీద సూచనలుగా
కట్టుకొనవలెను. అవి మీ కన్నుల నడుమ బాసికములుగా ఉండవలెను. 19 నీవు నీయింట కూర్చుండునప్పుడు త్రోవను నడుచునప్పుడు
పండుకొనునప్పుడు లేచునప్పుడు వాటిని గూర్చి మాటలాడుచు వాటిని మీ పిల్లలకు నేర్పి 20 నీ యింటి ద్వారబంధముల మీదను నీ
గవునుల మీదను వాటిని వ్రాయవలెను. 21 ఆలాగు చేసిన యెడల యెహోవా మీ పితరులకిచ్చెదనని ప్రమాణము చేసిన దేశమున
మీ దినములును మీ సంతతివారి దినములను భూమికి పైగా ఆకాశము నిలుచునంతకాలము విస్తరించును. 22 మీరు మీ దేవుడైన
యెహోవాను ప్రేమించి, ఆయన మార్గములన్నిటిలోను నడుచుచు, ఆయనను హత్తుకొని, మీరు చేయవలెనని నేను మీకాజ్ఞాపించు
ఈ ఆజ్ఞలన్నిటిని అనుసరించి జాగ్రత్తగా నడుచుకొనవలెను. 23 అప్పుడు యెహోవా మీ యెదుటనుండి ఈ సమస్త జనములను
వెళ్లగొట్టును; మీరు మీకంటే బలిష్ఠులైన గొప్ప జనముల దేశములను స్వాధీనపరచుకొందురు. 24 మీరు అడుగుపెట్టు ప్రతిస్థలము
మీది అగును; అరణ్యము మొదలుకొని లెబానోనువరకును యూఫ్రటీసునది మొదలుకొని పడమటి సముద్రము వరకును మీ సరిహద్దు
వ్యాపించును. 25 ఏ మనుష్యుడును మీ యెదుట నిలువడు. తాను మీతో చెప్పినట్లు మీ దేవుడైన యెహోవా మిరు అడుగుపెట్టు
దేశమంతటిమీద మీ బెదురు మీ భయము పుట్టించును.

***Careful study of God's word requisite.*** 11:18 Therefore shall ye lay up these my words in your heart and in your soul, and bind them for a sign upon your hand, that they may be as frontlets between your eyes. 11:19 And ye shall teach them your children, speaking of them when thou sittest in thine house, and when thou walkest by the way, when thou liest down, and when thou risest up. 11:20 And thou shalt write them upon the door posts of thine house, and upon thy gates: 11:21 That your days may be multiplied, and the days of your children, in the land which the LORD sware unto your fathers to give them, as the days of heaven upon the earth. 11:22 For if ye shall diligently keep all these commandments which I command you, to do them, to love the LORD your God, to walk in all his ways, and to cleave unto him; 11:23 Then will the LORD drive out all these nations from before you, and ye shall possess greater nations and mightier than yourselves. 11:24 Every place whereon the soles of your feet shall tread shall be yours: from the wilderness and Lebanon, from the river, the river Euphrates, even unto the uttermost sea shall your coast be. 11:25 There shall no man be able to stand before you: *for* the LORD your God shall lay the fear of you and the dread of you upon all the land that ye shall tread upon, as he hath said unto you.

## దీవెన, శాపము యెదుట

26 చూడుడి; నేడు నేను మీ యెదుట దీవెనను శాపమును పెట్టుచున్నాను. 27 నేడు నేను మికాజ్ఞాపించు మీ దేవుడైన
యెహోవా ఆజ్ఞలను మీరు వినినయెడల దీవెనయు, మీరు మీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను వినక 28 నేడు నేను మికాజ్ఞాపించు
మార్గమును విడిచి మీరెరుగని యితర దేవతలను అనుసరించిన యెడల శాపమును మీకు కలుగును. 29 కాబట్టి నీవు స్వాధీనపరచు
కొనబోవు దేశమున నీ దేవుడైన యెహోవా నిన్ను చేర్చిన తరువాత గెరిజీమను కొండమీద ఆ దీవెనవచనమును, ఏబాలు కొండమీద
ఆ శాపవచనమును ప్రకటింపవలెను. 30 అవి యొర్దాను అద్దరిని సూర్యుడు అస్తమించు మార్గము వెనుక మోరేలోని సింధూర
వృక్షములకు దాపున గిల్గాలునకు ఎదురుగాను్న అరాబాలో నివసించు కనానీయుల దేశమందున్నవి గదా. 31 మీరు చేరి మీ దేవుడైన
యెహోవా మీకిచ్చుచున్న దేశమును స్వాధీనపరచుకొనుటకు ఈ యొర్దానును దాటబోవుచున్నారు. మీరుదాని స్వాధీనపరచుకొని దానిలో
నివసించెదరు. 32 అప్పుడు నేడు నేను మీకు నియమించుచున్న కట్టడలన్నిటిని విధులన్నిటిని మీరు అనుసరించి గైకొనవలెను.

***The blessings and the curse set forth.*** 11:26 Behold, I set before you this day a blessing and a curse; 11:27 A blessing, if ye obey the commandments of the LORD your God, which I command you this day: 11:28 And a curse, if ye will not obey the commandments of the LORD your God, but turn aside out of the way which I command you this day, to go after other gods, which ye have not known. 11:29 And it shall come to pass, when the LORD thy God hath brought thee in unto the land whither thou goest to possess it, that thou shalt put the blessing upon mount Gerizim, and the curse upon mount Ebal. 11:30 *Are* they not on the other side Jordan, by the way where the sun goeth down, in the land of the Canaanites, which dwell in the champaign over against Gilgal, beside the plains of Moreh? 11:31 For ye shall pass over Jordan to go in to possess the land which the LORD your God giveth you, and ye shall possess it, and dwell therein. 11:32 And ye shall observe to do all the statutes and judgments which I set before you this day.